

30న సామాజిక పింఛన్లు పంపిణీ : కలెక్టర్

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబరుకు సంబంధించి ఈనెల 30న ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని కలెక్టర్ శ్రీధర్ చామకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30న ఉదయం ఐదున్నర గంటలకే పింఛన్ పంపిణీ చేసే అధికారులందరూ క్షేత్రస్థాయికి చేరుకోవాలని అన్నారు. ఉదయం 6 గంటల నుంచి తప్పనిసరిగా పింఛను లబ్ధిదారుకు అందజేయాలని అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించి ముందుగానే పింఛను నగదు మొత్తాన్ని బ్యాంకుల నుంచి విత్ డ్రా చేసుకోవాలని తెలిపారు. ఆయపాలులో లేనివారు, ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్న వారు తప్ప మిగిలిన వారందరికీ వందశాతం పింఛన్ల పంపిణీని 30 తారీఖునే అందజేయాలన్నారు. ఇందుకు సంబంధించి లబ్ధిదారులకు ముందస్తు సమాచారాన్ని టామ్ టామ్ ద్వారా, ఇతర మాధ్యమాల ద్వారా తెలిపి వారు ఇంటి వద్దనే ఉండేలా అవగాహన కల్పించాలన్నారు.

కార్మికులు, కర్షకుల జోలికొస్తే ఖబడ్దార్

- కార్మిక, రైతు సంఘాల నేతల హెచ్చరిక
- కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కలెక్టరేట్ ఎదుట మహాధర్నా
- మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

కార్మిక, ఉద్యోగ, కర్షకుల హక్కులు, చట్టాల జోలికి కేంద్ర ప్రభుత్వం వస్తే ఖబడ్దార్ అని ఆల్ ట్రేడ్ యూనియన్స్, రైతు సంఘాల నాయకులు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మంగళవారం కలెక్టరేట్ ఎదుట సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు అధ్యక్షతన ఆల్ ట్రేడ్ యూనియన్స్, అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఆందోళనకు వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్‌బాషా మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు మాట్లాడుతూ మూడోసారి కేంద్రంలో అధికారం లోకి వచ్చిన బిజెపి కార్మిక, ఉద్యోగ, కర్షకుల పట్ల వినాశకర విధానాలు తీసుకొస్తూ కేవలం కార్పొరేట్లకు లాభాలు కోసమే ఊడిగం చేస్తుందని పేర్కొన్నారు. అందుకే రూ.15 లక్షల కోట్ల రుణమాఫీ చేశారని తెలిపారు. కార్మికులకు నష్టం తెచ్చే నాలుగు లేబర్ కోడ్లు తెస్తుందన్నారు. వ్యవసాయ రంగంలో మూడు నల్ల చట్టాలను రైతులు ఏడాది పాటు పోరాడి రద్దు చేసుకున్నారని, వాటిని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసేంతరవకు పోరాటాలు చేయాలని పేర్కొన్నారు. ధరలు రూ.300 రెట్లు పెరిగినా కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయకపోవడం దారుణమన్నారు. రైతుల ఆత్మహత్యలు నివారించాలని, ఉపాధి పథకం పటిష్టంగా అమలుచే యాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ ఆపాలని, విశాఖ ఉక్కు రక్షణ కోసం పాటుపడాలని, స్కీమ్ వర్కర్స్ జీతాలు పెంచాలని, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధికరణ చేయాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని, మహిళల రక్షకై ప్రత్యేక చట్టాలు అమలు పరచాలని, ప్రజా పంపిణీ పథకం సమగ్రంగా అమలు చేయాలని నిరుద్యోగ సమస్యకు పరిశ్రమలు నెలకొల్పాలని తెలిపారు. వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని కార్మికులు, ఉద్యోగులు ప్రజలు చేస్తున్న ఐక్య ఉద్యమాలకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలను ప్రతిఘటిస్తామని పేర్కొన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి.నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. రైతుల ఆత్మహత్యలు నివరించాలన్నారు విద్యుత్ ట్రూ అఫ్ ఛార్జీల భారం విరమించుకోవాలని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోక కృష్ణప్ప మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం కింద 200 రోజుల పాటు పనులు చేయించాలన్నారు. ప్రతి కూలీ రోజుకు రూ.600 చొప్పున కూలి చెల్లించాలని పేర్కొన్నారు. సిఐటియు జిల్లా కోశాధికారి టి.హరిశర్మ మాట్లాడుతూ కార్పొరేట్ల సేవలో ఉన్న కేంద్రానికి బుద్ధి చెప్పటానికి సంఘలకతీతంగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.మణి, సిఐటియు జిల్లా కార్యదర్శి డి.భాగ్యలక్ష్మి, చిట్వేలి రవికుమార్, ఎస్.శ్రీలక్ష్మి, ఎస్.సురేంద్ర, ఎస్.మెహరున్నసా, ఎపిఎం డి.సి.శ్రీనివాసులు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఎపి గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి విశ్వనాథ్ నాయక్, ఎఐటియుసి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నేలపాటి శ్రీనివాసులు కార్యదర్శి సురేష్ కుమార్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సలీం బాషా, ఆర్గనైజింగ్ కార్యదర్శి వేణు గోపాల్‌రెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సుమిత్రమ్మ పాల్గొన్నారు.



ర్యాలీగా వస్తున్న కార్మిక, రైతు సంఘాల నాయకులు



మద్దతు తెలియజేసి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

క్రీడాకారులకు విద్య, ఉద్యోగాల్లో మొదటి ప్రాధాన్యత

- రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-వీరబల్లి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉప్పరపల్లె జడ్పీ హైస్కూల్‌లో కబడ్డీ పోటీలలో జాతీయ స్థాయికి ఎంపికై మధ్యప్రదేశ్‌లో కబడ్డీ పోటీలలో ప్రతిభ కనబరిచిన 9వ తరగతి విద్యార్థిని మాచిరెడ్డి కావ్యశ్రీ అభినందన సభలో మంత్రి చేతుల మీదుగా ఆమెకు సీల్డ్ ప్రదానం చేశారు. కేంద్ర క్రీడా శాఖ మంత్రి విశ్వాస్ సారంగ్, మధ్యప్రదేశ్ విద్యా శాఖ మంత్రి ఉదయ్ ప్రతాప్ సింగ్ అభినందించారు. రెడ్డి కావ్యశ్రీ తల్లిదండ్రులు జిల్లా పరిషత్ పాఠశాల మాజీ చైర్మన్ చిన్న రెడ్డప్పరెడ్డిని, ఆయన సతీమణిని మంత్రి అభినందించారు. వారిని సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు చదువు పైనే కాకుండా క్రీడలలో కూడా రాణించి మంచి క్రీడాకారులుగా గుర్తింపు పొందాలన్నారు. ప్రభుత్వం క్రీడాకారులకు విద్య ఉద్యోగాలలో అధిక ప్రాధాన్యతని ఇస్తోందన్నారు. కావ్యశ్రీ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. నియోజకవర్గం విద్యార్థులు ఎంసెట్, నీట్ వంటి పోటీ పరీక్షలలో మంచి ర్యాకులు సాధించడం జరుగుతుందన్నారు. క్రీడా రంగాలలో ఎక్కువ మంది విద్యార్థులు ప్రతిభ కనబరచడం జరుగుతోందని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడలలో కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రీడా భివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో డిఇఇ సుబ్రహ్మణ్యం, సిఐ వరప్రసాద్, తహశీల్దార్ శ్రావణి, ఎస్ఐ మోహన్ నాయక్, ఎంఇఒలు కృష్ణయ్య, రామకృష్ణుడు, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయులు, స్కూల్ చైర్మన్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన బోరును ప్రారంభించిన మంత్రి

చిన్నమండెం: మండలం, చాకిబండ, గ్రామం అంబా బత్తినవాండ్లపల్లిలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి నూతనంగా వేసిన బోరు ద్వారా గ్రామానికి నీటి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబాబత్తినవాండ్లపల్లెలో నీటి సమస్య అధికంగా ఉండడంతో బోరు వేసి గ్రామానికి నీటి సరఫరా చేయడం జరిగిందని పేర్కొన్నారు. నీరు వదలడంతో ఆ గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. నీటి సమస్య ఎక్కడైనా ఉంటే ప్రజలు తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి సిసి రోడ్లు : చాకిబండ, కుమ్మరపల్లెలో రూ.17 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును మంత్రి ప్రారంభించారు. నియోజకవర్గం గతంలో అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామన్నారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు నిర్మించి గ్రామాలలో అన్ని మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.



వీరబల్లి : కావ్యశ్రీకి షీల్డ్ ప్రదానం చేస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

వంద శాతం ప్రగతి సాధించాలి : కలెక్టర్



కురబలకోట : కంటేవారిపల్లె అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి-కురబలకోట/ములకలచెరువు/పిటిఎం

ప్రభుత్వ అభివృద్ధి పథకాల అమలలో బాధ్యతాయుతంగా పనిచేసి చిత్తశుద్ధితో వంద శాతం ప్రగతి సాధించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి మండల అధికారులను ఆదేశించారు. మంగళవారం కురబలకోట, ములకలచెరువు, పిటిఎం మండలాలలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించి తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాలలో మండల స్థాయి అధికారులతో ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలను క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలుపరచి నూరు శాతం లక్ష్యాలను సాధించాలని గ్రామ, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. ఫ్రీహోల్డ్ అసైన్మెంట్ భూములు, చుక్కల భూములు, ఇనాం భూముల పరిశీలనను పారదర్శకంగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని బాగానే అమలు చేస్తున్నందుకు మండల్ అధికారులను అభినందించారు. పిజిఆర్ఎస్ దరఖాస్తులు అందిన వెంటనే అదే రోజు లేదా మరుసటి రోజు క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ చేయాలన్నారు. ఏదైనా చట్టపరిధిలో నోటీసులు ఇవ్వాల్సి ఉంటే నోటీసులు ఇచ్చి పది పది హేను రోజుల్లో ఫిర్యాదును పరిష్కరించాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో సర్వే రాళ్లపై వేసిన చిత్రాలు, అక్షరాలు చెరిపి వేసే కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. ఏ ఒక్క రాయిని కూడా వదలకుండా నూరు శాతం పనిని పూర్తి చేయాలని సూచించారు. ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు వందశాతం అపార్ ఐడి జనరేట్ చేయాలన్నారు. హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్‌లో ప్రగతి బాగానే ఉందన్నారు. బిఎల్, ఎల్ఎల్, ఆర్ఎల్, ఆర్సి వారీగా ఇళ్ల ప్రగతిని సమీక్షించారు. ప్రజలందరికీ ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తోందన్నారు. కురబలకోట మండలం కంటేవారిపల్లెలోని ఎంపిపి పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను కలెక్టర్ ఆకర్షణీకంగా సందర్శించి తనిఖీ చేశారు. పాత మొలకలచెరువు పంచాయతీ దండువారిపల్లె హౌసింగ్ లేఔట్‌ను కలెక్టర్ అధికారులతో సందర్శించి నిర్మాణంలో ఉన్న ఇండ్లను పరిశీలించారు. పిటిఎం మండలం తుమ్మరకుంట గ్రామంలో ఆక్రమణదారుల నుండి స్వాధీనం చేసుకొని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. సమావేశంలో మదనపల్లి సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, హౌసింగ్ పీడీ శివయ్య, తహశీల్దార్లు, ఎంపిడిలు, ఎంఇఒలు, హౌసింగ్ ఎఇలు, ఆర్ఐలు, విఆర్ఒలు, సర్వేయర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ పాల్గొన్నారు.

మార్గదర్శకాన్ని సూచించేదే రాజ్యాంగం : కలెక్టర్

ప్రజాశక్తి-ములకలచెరువు

ప్రజాస్వామ్యంలో దేశ పౌరులకు మార్గదర్శకాన్ని సూచించేదే రాజ్యాంగమని రాజ్యాంగంలోని పీఠికను ప్రతి ఒక్కరూ చదివి అర్థం చేసుకోవాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అన్నారు. మంగళవారం ఎంపిడిఒ కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనమైన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని అనేక రాజ్యాంగాల్లో భారత రాజ్యాంగం ఎంతో గొప్పదని కొనియాడారు. మహత్తరమైన రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ మనకు చిరస్మరణీయుడని తెలిపారు. ప్రజాస్వామ్యస్ఫూర్తిని కాపాడటంలో రాజ్యాంగందే కీలక పాత్రని పేర్కొన్నారు. రాజ్యాంగం పట్ల దేశం పట్ల ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై ఉండాన్నారు. మహోన్నతమైన భారత రాజ్యాంగం స్ఫూర్తిని కాపాడతామని, రాజ్యాంగం పట్ల విధేయతులై ఉంటామని అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, అధికారులు పాల్గొన్నారు. **రాయచోటి :** కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్లో రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భారతరత్న అంబేద్కర్ చిత్రపటానికి జెసి ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఒ మధుసూదనరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో భాగంగా రాజ్యాంగ పీఠికను కలెక్టరేట్ కో-ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ నరసింహ కుమార్ చదువుతూ కార్యక్రమానికి హాజరైన వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ శ్రీధర్



పురవీధుల్లో ఊరేగుతున్న శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రహ్మణేశ్వర స్వామి

ఘనంగా తృతీయ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

పట్టణ పొలిమేర ధర్మపథంలో వెలసిన శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయస్వామి సమూహ దేవాలయంలో మంగళవారం ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ సుబ్రహ్మణేశ్వర స్వామి రథోత్సవం అనంతరం సాయంత్రం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణేశ్వర స్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. కల్యాణోత్సవం అనంతరం రాత్రి పురుష మృగ వాహనంపై స్వామివారు విహరించి, భక్తులను కటాక్షించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, అభిరామ్, భక్తులు పాల్గొన్నారు.

సిసి రోడ్ల నిర్మాణానికి నివేదిక పంపాలి : మంత్రి

ప్రజాశక్తి- రాయచోటి

రాయచోటి నియోజకవర్గంలో సిసి రోడ్ల నిర్మాణానికి నివేదిక పంపాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పంచాయతీరాజ్ అధికారులకు సూచించారు. మంగళవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాలలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి వెంటనే నివేదిక తయారు చేసి తమకు అందజేయాలన్నారు. రాయచోటి నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ. 20 కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టారని చెప్పారు. ప్రస్తుతం 60 శాతం పనులు పూర్తి చేశారని, మిగతా పనులు వచ్చే డిసెంబర్ మాసానికి పూర్తి చేయాలని సూచించారు. రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో సిమెంట్ రోడ్ల కొరత ఉందని ఎక్కడెక్కడ సిమెంట్ రోడ్లు అవసరమో అందుకు సంబంధించిన నివేదిక తయారుచేసి తమకు వెంటనే పంపాలన్నారు. నివేదిక ద్వారా ప్రభుత్వ ఉన్నతాధికారులతో మాట్లాడి అదనపు నిధులు మంజూరు చేయించి ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చాలా గ్రామాలలో రోడ్డు సరిగా లేక ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్ల సమస్య పరిష్కారానికి పంచాయతీరాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇఇ దయాకర్‌రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో ఎంపిడిఒ కార్యాలయ ఎఒ గురుప్రసాద్ మృతి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి



లక్కిరెడ్డిపల్లె ఎంపిడిఒ కార్యాలయంలో ఎఒగా విధులు నిర్వర్తిస్తున్న గురుప్రసాద్(58) మంగళవారం గుండెపోటు గురై మృతి చెందారు. రోజులాగే కార్యాలయానికి హాజరై విధులు నిర్వర్తిస్తూ మాట్లాడుతూ ఉన్నట్టుండి టేబుల్‌పై కుప్పకూలి పోయారు. తోటి సిబ్బంది గురుప్రసాద్‌కు ఏమైందో తెలియక 108ను పిలిపించి హుటాహుటిన లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించిగా అప్పటికే గురు ప్రసాద్ మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో తోటి ఉద్యోగులు, సిబ్బంది షాక్ గురయ్యారు. గురుప్రసాద్ హఠాన్ మరణం జీర్ణించుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఒ హఠాన్మరణం నమ్మలేకపోతున్నామని లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, జడ్‌పిటిసి రమాదేవి, మాజీ ఎంపిపి రెడ్డయ్య, ఉప మండల అధ్యక్షులు సమరసింహారెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్ అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో గురుప్రసాద్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు

ప్రజాశక్తి-పీలేరు : ప్రజల ఆరోగ్య సమస్యల నియంత్రణకు ముందస్తు నివా రణ చర్యలు మేలని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ తెలిపారు. మంగళవారం తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన వైద్య సిబ్బందికి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆరోగ్య రక్షణపై దిశ, నిర్దేశం చేశారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ చల్లటి వాతావరణం కారణంగా ప్రజలకు జలుబు, దగ్గు, గొంతు నొప్పి, జ్వరం, ఆయాసం, అలర్జీ, నిమో నియా, తదితర ఆరోగ్య సమస్యలు పొంచి ఉన్నాయన్నారు. ముఖ్యంగా గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు చాలా అప్రమ త్తంగా ఉండాలని హెచ్చరించారు. సురక్షిత నీరు, వెచ్చటి ప్రదేశం, తాజా ఆహారం, చేతులు శుభ్రత, వ్యక్తి గత, పరిసరాల పరిశుభ్రత, దోమల నుండి రక్షణ మొదలగు ముందస్తు నివారణా చర్యల గురించి తెలుగు చేశారు. వ్యాధులు సోకినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా ఉచిత చికిత్స పొందేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఎఎన్ఎంలు, ఎంఎల్ హెచ్‌పి, సిహెచ్ఒలకు చంద్రశేఖర్ సూచనలిచ్చారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, శ్రీనివాసులు, పర్యవేక్షకులు కృష్ణయ్య, కుసుమ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ చంద్రశేఖర్ నాయక్



లోగో ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్ యువరాజ్

'మిట్స్' ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) ఫౌండేషన్ లోగోను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సలహాదారు, ఆర్అండ్‌డి కన్సల్టెన్సీ డాక్టర్ ఆర్.తులసీరామ్ నాయుడు, డాక్టర్ పి.శివయ్య, అసోసియేట్ డీన్-ఆర్అండ్‌డి, డాక్టర్ సతీష్, ఐక్యూఎసి కో-ఆర్డినేటర్ అజిత్ జి.జోషి, స్టార్టప్, ఇంక్యుబేషన్ కో-ఆర్డినేటర్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ వర్ధమాన ఇంజినీర్లు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు మా క్యాంపస్‌లో తమ వ్యాపారం ప్రారంభించడానికి ఆసక్తి ఉన్న సాధారణ ప్రజల స్టార్టప్‌లకు మద్దతు ఇవ్వడానికి ఈ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మిట్స్ ఫౌండేషన్ ఆసక్తిగల ప్రజలను వ్యాపారం గురించి కొత్త ఆలోచనతో రావాలని కూడా ఆహ్వానిస్తుందని, ఇంటెలెక్చుల్ ప్రాపర్టీ రైట్స్ రక్షణ ద్వారా వారి ఆలోచనలను సురక్షితంగా ఉంచుకోవడానికి ఇది సహాయ పడుతుందని పేర్కొన్నారు. వారి ఆలోచనలను విజయవంతమైన వ్యాపారంగా మార్చడానికి మద్దతు ఇస్తూ, తద్వారా వారు విజయవంతమైన వ్యవస్థాపకులుగా మారడానికి మంచి అవకాశమన్నారు. మిట్స్ ఫౌండేషన్ బలమైన ఆలోచన, సమగ్రమైన మార్కెట్ పరిశోధన, పటిష్టమైన వ్యాపార ప్రణాళిక, శిక్షణ మరియు సాంకేతిక మద్దతు, తగిన నిధులు, సమర్థ బృందంతో కలిసి తన మద్దతును అందిస్తుందని, ఈ అంశాలు వ్యవస్థాపకత యొక్క సవాళ్లను నావిగేట్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని, ఆలోచనను దాని చిగురించే దశ నుండి వ్యాపారం యొక్క వికసించే దశకు మార్చాలని, తమ ముఖ్య ఉదేశ్యమని పేర్కొన్నారు. మిట్స్ ఫౌండేషన్ ఈ పునాది అంశాలపై దృష్టి పెడుతుంది, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, తద్వారా పొదిగిన కంపెనీలు విజయవంతమైన మరియు స్థిరమైన స్టార్టప్‌ను నిర్మించే అవకాశాలను పెంచుతాయి. మిట్స్ ఫౌండేషన్ వారి విజయవంతమైన ప్రయాణంలో భాగం కావాలని మరియు బలమైన జాతీయ ఆర్థిక వ్యవస్థను నిర్మించడంలో దోహదపడాలని లక్ష్యంగా పెట్టుకుంది అని అన్నారు.

బాల్య వివాహ రహిత జిల్లాగా చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి- రాయచోటి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాను బాల్య వివాహ రహితంగా చేసేందుకు ఈనెల 27న 'బాల వివాహ ముక్త్ భారత్' ప్రచార కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపడుతున్నట్లుగా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. జిల్లా, డివిజన్, మునిసిపల్, మండల, గ్రామస్థాయి ప్రభుత్వ కార్యాలయాలలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేశామన్నారు. మహిళా ఎస్‌హెచ్‌జిలు, ఎన్జీవోలు, సామాజిక స్పృహ కలిగిన ప్రయివేట్ కార్యాలయాలు, తదితర సంస్థలకు చెందిన సభ్యులు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు కార్యక్రమంలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

వన్యమృగాలకు రక్షణ కరువు

వేటగాళ్ల వలలో మూగజీవాలు
వెలగచర్ల ఘటనలో నిందితులకు శిక్ష పడేనా?

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మానవ మనుగడ సాఫీగా సాగాలంటే మానవుడితోపాటు వృక్షాలు, క్రిమి కీటకాలు, వన్య మృగాలు సైతం భూమిపై జీవించినప్పుడే జీవవైవిద్యం వలన మానవ మనుగడ సాగుతుంది. కొందరు మానవ మృగాలు నోరులేని జీవాలను ఉచ్చులేసి ప్రాణాలు హరించివేస్తున్నారు. వేటగాళ్ల వలలో వన్య మృగాలు ఇరుక్కొని ప్రాణాలు కోల్పోతున్నాయి. వన్య మృగాల సంరక్షణ చట్టం అమలులో ఉన్నా కొందరు అటవీ అధికారుల తప్పిదాల వలన లక్ష్యం నీరుగారుతోంది. వన్యమృగాలకు రక్షణ కరువవుతోందని చెప్పడంలో సందేహం లేదు.

గత శుక్రవారం పెనగలూరు మండలం వెలగచర్ల అటవీ ప్రాంతంలో అటవీ శాఖ అధికారులు కనితికి సంబంధించిన శరీర భాగాలు పట్టుకున్నట్లు సమాచారం. వెలగచర్ల గ్రామానికి చెందిన రాజంగారి వెంకటస్వామి, రాజంగారి శ్రీకాంత్, రాజంగారి వెంకటసుబ్బయ్య రెండు కనితులను విద్యుత్ తీగలతో వలవేసి చంపినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే ప్రధాన నిందితుడు వెంకటస్వామి పరారీలో ఉండగా అటవీ శాఖ అధికారులు వెంకటసుబ్బయ్యను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు సమాచారం. ప్రధాన నిందితుడు రాజంగారి వెంకటస్వామి కేసును తప్పుదోవ పట్టించి బయటపడేందుకు అజ్ఞాతంలో ఉంటూనే ఆర్థిక, అంగ, రాజకీయ బలాలు ప్రయోగిస్తున్నట్లు వినికిడి. నిందితుడు గతంలో కూడా పలుమార్లు అటవీ ప్రాంతంలోని తన పొలం వద్ద ఇలాగే విద్యుత్ తీగలు తగిలించి వన్యమృగాలను చంపినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వన్య మృగాల సంరక్షణ చట్టం ప్రకారం చిట్వేల్ రేంజ్ అటవీ అధికారులు నిందితుడిని అదుపులోకి తీసుకొని తగిన శిక్ష విధిస్తారా లేదా అన్న చర్చ వెలగచర్ల గ్రామంలో వెల్లువెత్తుతున్నాయి.



అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్న ఖణితి కళేబరం

చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం

నిందితుడు ఎంతటి వాడైనా సరే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, జరిగిన ఘటనపై కేసు నమోదు చేసి నిందితుల్లో ఒకడైన రాజంగారి వెంకటసుబ్బయ్యను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని జిల్లా అటవీశాఖ అధికారి జగన్నాథ్ సింగ్ తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలను ఫోన్‌లో ఆయనను సంప్రదించగా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.


అపార్ ఐడిపై సూచనలు చేస్తున్న ఎంపిడిఒ,ఎంఇఒ

అపార్ ఐడి త్వరగా పూర్తి చేయాలి :ఎంపిడిఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

పాఠశాల, కళాశాలలోని విద్యార్థులకు జనరేట్ చేస్తున్న అపార్ ఐడిని త్వరగా పూర్తి చేయాలని ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళ వారం నిమ్మనపల్లి జడ్‌పి హైస్కూల్(తెలుగు)లో ఎంఇఒ పద్మావతి, హెచ్‌ఎం అంజాద్ అలీఖాన్‌తో కలసి పర్యటించి విద్యార్థులకు జనరేట్ చేస్తున్న అపార్ ఐడిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి త్వరగా పూర్తిచేయాలని సూచిం చారు. మండలంలో 4,304 మంది విద్యార్థులు ఉండగా ఇప్పటివరకు 3,500 మంది విద్యార్థులకు అపార్ ఐడిని జనరేట్ చేయడం జరిగిందన్నారు. మరో 804 మంది విద్యార్థులకు ఇంకా అపార్ ఐడి జనరేట్ చేయలేదని, విద్యార్థులకు ఉన్న ధ్రువీకరణ పత్రాల సమస్యలను పరిష్కరించి వెంటనే పూర్తి చేస్తామ న్నారు. ఆధార్ కార్డ్, జనన ధ్రువీకరణ పత్రాలలో మార్పులు చేర్పుల కారణంగా ఆలస్యమవుతున్నాదన్నారు. పంచాయితీ కార్యదర్శులు వారి పరిధిలోని పాఠశాలలను క్షేత్రస్థాయిలో సందర్శించి నేరుగా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా అపార్ ఐడి ప్రక్రియ నెమ్మదిగా సాగుతున్నాదని, కళాశాల ప్రిన్సిపల్ ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిరోజు ఆపార్ ఐడిపై సమీక్ష ఉంటుం దని తెలి పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట రమణారెడ్డి, సిఆర్‌పి స్వాతి, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ నరసింహులు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** విద్యార్థుల అపార్ అప్‌డేట్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఎఇఒ త్యాగరాజు సూచించారు. గిరిజన బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశా లలో సౌకర్యాలు మధ్యాహ్న భోజనం తదితరాంశాలపై ఆరా తీశారు. పదవ తరగతి విద్యార్థుల అభ్యసనా స్థాయిని ప్రశ్నించి తెలుసు కున్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో టీచర్లు వెంకట్ నారాయణ, జనార్ధన్, సిఆర్‌పి సుధాకర్ పాల్గొన్నారు.


అమృత్ సరోవర్ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎంపిడిఒ

అమృత్ సరోవర్ పథకం ద్వారా చెరువుల అభివృద్ధి

ప్రజాశక్తి-గాలివీడు

అమృత్ సరోవర్ పథకం కింద చెరువు అభివృద్ధి చేసుకోవడానికి ఉపాధి హామీ పథకం కింద ఆరవీడుగ్రామం కదిరెప్పకుంట రూ.9లక్షలు వ్యయంతో పనులు ప్రారంభించినట్లు ఎంపిడిఒ సి.జోహార్‌బాబు పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఎపిఒ రామచంద్రయ్య, హరిప్రసాద్, ఇసి బాలాజీ, టెక్నికల్ అసిస్టెంట్ లోకేష్, అమర్నాథ్‌రెడ్డి, ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.


జగన్‌మోహన్‌రాజుకు వినతిపత్రం అందిస్తున్న విభిన్న ప్రతిభావంతులు

విభిన్న ప్రతిభావంతుల దినోత్సవానికి 'చమర్తి'కి ఆహ్వానం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేటలో విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం ఆధ్వర్యంలో రాజంపేటలోని న్యూ ఆంధ్ర కల్యాణ మండపం నందు డిసెంబర్ 12న జరిగే ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం కార్యక్రమానికి రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సంఘం పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ఆధ్వర్యంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజును ఆహ్వానించారు. మంగళవారం రాజంపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో చమర్తిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. కార్యక్రమంలో పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షులు మల్లు సుబ్బ నరసారెడ్డి, ఉపాధ్యక్షులు ఖాదర్ భాష, కార్యదర్శి వెంకట ప్రసాద్, షమ్మీ పాల్గొన్నారు.

పశువుల్లో గర్భకోశ వ్యాధులకు చికిత్స

ప్రజాశక్తి-కలికిరి

రాష్ట్రీయ గోకుల్ మిషన్, రాష్ట్ర పశు గణాభివృద్ధిసంస్థ వారి ఆర్థిక సహకారంతో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చిత్తూరు, అన్నమయ్య, పశు సంవర్ధక శాఖ సహకారంతో ఉచిత గర్భకోశ వ్యాధి శిబిరం కోటాల గ్రామం కలికిరి మండలంలో సోమవారం తేదీన నిర్వహించారు. ఈ శిబిరం లో సుమారు 160 పశువులకు గోమార్ల నివారణ మందులు పిచికారీ చేశారు. 48 పశువులకు గర్భ పరీక్ష చేసి తగు చికిత్స నిమిత్తం మందులు సరఫరా చేశారు. 45 దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. 54 పశువులకు సాధారణ పశువ్యాధుల చికిత్సలు చేయడం జరిగింది .పశువుల్లో పాల ఉత్పత్తి పెరగడానికి స్థూల ఆరోగ్యం మెరుగవ్వడానికి రైతులకు మినరల్ మిక్చర్ అందించారు.

రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత


పీలేరులో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-పీలేరు

75వ రాజ్యాంగ ఆమోద దినోత్సవ కార్యక్ర మంలో భాగంగా పీలేరు పట్టణం, అంబేద్కర్ కూడలిలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి వేడు కలు జరిపారు. ఈ సందర్భంగా మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎ. లక్ష్మీనా రాయణ, ప్రజా సంఘాల నాయకులు తుమ్మల ధరణ్‌కుమార్, పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ అం బేద్కర్ ఎంతో శ్రమించి మనకు మహోన్నతమైన రాజ్యాంగాన్ని అందించారని అన్నారు. త్యాగం, కృషి, పట్టుదల, నిజాయితీ, నిబద్ధతకు అంబేద్కర్ ఓ నిదర్శనమని, మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగమని అన్నారు. కార్యక్రమంలో మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎ. లక్ష్మీ నారాయణ, ప్రజాసంఘాల నాయకులు నగరిమడుగు సుభాష్, ముల్లంగి క్రిష్ణయ్య, జెట్టి మల్లికార్జున, కె. రాజమ్మ, బుక్కే హరినాయక్, ఆరమడకల నాగరాజ, పల్లెపోగు హరినాథ్, ముల్లంగి గురవయ్య, నాగేశ్వరావు, మద్దెల రమణ పాల్గొన్నారు **బి కొత్తకోట :** 75వ భారత రాజ్యాంగ దినోత్సవం భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో స్థానిక జ్యోతి బస్టాండు కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.భారతీయ అంబేద్కర్ సేన (బాస్) మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా నగర పంచాయతీ కమిషనర్ జివి.పల్లవి, నగర పంచాయతీ ఎఇ రమాదేవి, జిల్లా కార్యదర్శి సింగన్న, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బాస్ మండల అధ్యక్షులు పలక వెంకటేష్, తంబళ్లపల్లి నియోజకవర్గం ప్రచా ర కార్యదర్శి కొగర మాధవ,కార్యక్రమంలో బాస్ మండల అధ్యక్షులు పలక వెంకటేష్, గంగాద్రి, జరప్పల్లి రామాంజీ,వెంకటేష్, అంజి,భాస్కర్, నరేంద్ర పాల్గొన్నారు.. **నందలూరు:** భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్క పౌరుడు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నందలూరు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగం 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నందలూరు బస్టాండ్ కూడలి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. కార్యక్రమంలో నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, చామంచి పెంచలయ్య, మురళి, సురేష్, శివ, నరసింహులు, తుమ్మది శివకుమార్, ఖాజా హుస్సేన్, గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్ నరసింహులు పాల్గొన్నారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి బాధ్య ప్రధానోపాధ్యాయులు ఖాదర్ బాషా ఆధ్వర్యంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు తులసీ, స్వర్ణలత, పాలేటి సుబ్బరాయుడులు ఈ వేడుకలను నిర్వహించారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని దలవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవం వేడుకలను ఉపాధ్యాయుడు రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. **నిమ్మనపల్లి:** భారత రాజ్యాంగ దినోత్సవాన్ని తహశీల్దార్ ధనుంజయులు, జడ్‌పిహైస్కూల్ (తెలుగు) హెచ్‌ఎం అంజాద్ అలీఖాన్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ హైస్కూల్ (తెలుగు)లో, రెవిన్యూ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, నిమ్మనపల్లి బస్టాండులోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి హెచ్‌ఎం, తహసిల్దార్ రెవెన్యూ కార్యాలయ సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాంప్రసాద్, విఆర్‌ఒలు, బాస్ మండల అధ్యక్షులు చంద్రాయుడు, మీసేవ వెంకటాచలపతి, పాఠశాల ఎస్‌ఎంసి చైర్మన్ కృష్ణయ్య, ఉపాధ్యాయులు వెంకట గోపాల్, రవీంద్ర, రెడ్డమ్మ, శంకరప్ప, కృష్ణవేణి, వాణి, సహదేవ రెడ్డి పాల్గొన్నారు. **వీరబల్లి :** భారత 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1,2 ప్రోగ్రాం ఆఫీసర్లు జి. రఘురామయ్య, సి.భాస్కర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం వలన దేశంలోని ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వ, ఆర్థిక, రాజకీయ హక్కులు కలిగాయని అన్నారు. **మదనపల్లి :**ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల మదనపల్లె, ఐఎస్‌టిఇ సెల్, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి తెలి పారు. కార్యక్రమంలో ఐఎస్‌టిఇ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ శివశంకర్ రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి వై.అరుణ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణమూర్తి అధ్యక్షతన ఘనంగా నిర్వహిం చారు. భారత రాజ్యాంగం మొట్టమొద టిసారిగా నవంబర్ 26, 1949 రాజ్యాంగ ముసాయిదాను రాజ్యాంగ నిర్మాణ సభ ఆమోదించడం జరిగిందన్నారు. కార్య క్రమంలో అధ్యాపకులు శివ పార్వతి దేవి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సేగు రెడ్డప్పరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** దేశ వాసులు స్వయంగా తయారు చేసుకున్న ఓ మహోన్నత పత్రం భారత రాజ్యాంగమని, భారతీయ అంబేద్కర్ సేన (బాస్) ఆధ్వర్యంలో జరిగిన 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో వక్తలు కీర్తించారు. మదనపల్లె టౌన్ లోని ఒక ప్రైవేట్ కల్యాణ మండపం నందు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బాస్ వ్యవస్థాపకుడు పిటిఎం శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు ఎస్వీ యూనివర్సిటీ మాజీ సెనేట్ మెంబెర్ డాక్టర్ రాటకొండ గురుప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజల స్వాతంత్ర్య, స్వపరిపాలన, ఆత్మగౌరవ ఆకాంక్షల నుంచి ఉద్భవించిన అద్భుతమైన గ్రంథం భారత రాజ్యాంగమని స్పష్టం చేశారు. సభకు ముందు రాజ్యాంగ పీఠికకు, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పుష్పములు సమర్పించి, గౌరవ వందనం చేశారు. అనం తరం విద్యార్థులు రాజ్యాంగ ప్రవేశికను చదివి, అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, డాక్టర్ సి.చంద్రయ్య, ప్రభుత్వ బాలికల కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ సేగు రెడ్డెప్పరెడ్డి, శ్రీకృష్ణా గ్రూప్స్ అధినేత మార్పూరి శశిధర్ రావు, రోజా గ్రూప్స్ అధినేత కంభం నాగభూషణ్ రెడ్డి, మోటివేషనల్ స్పీకర్ డి.జి. రామ్మూర్తి, బాస్ నాయకులు బురుజు లక్ష్మీనారాయణ, టి.ఎ. పీర్ బాషా, డి.సుధాకర్, ముత్యాల మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులకు రాజ్యాంగ పీఠికతో కూడిన జ్ఞాపికలను అందించారు. **రామాపురం :**భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మండలంలోని నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుజాతమ్మ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పీడీ సురేంద్రకుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామనాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **గాలివీడు:** స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో జోహార్‌బాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అన్నారు. కార్యక్ర మంలో సూపరిండెంట్ మహమ్మద్ సీనియర్, జూనియర్ అసిస్టెంట్, టైపిస్టు, ఎపిఒలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు. **రాయచోటి :** భారతదేశంలోని అన్ని మతాల ప్రజలను హక్కులను గౌరవించే విధంగా భారత రాజ్యాంగం రాయబడిందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భారత న్యాయవాదుల సంఘం కడప ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు టి.ఈశ్వర్ అన్నారు. పట్టణం లోని అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద అంబేద్కర్ కొనివాళ్ళ అర్పిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్నారు.కార్యక్రమంలో ఎపి వద్దే విద్యావంతులు వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి శంకర్, రజక సంఘం జిల్లా కార్యదర్శి వీరబల్లి శ్రీనివాసులు, న్యాయవాది హోమియోన్‌బాషా, లాయర్ శ్రీనివాసులు గౌడ్, మైనారిటీ నాయకులు అమీర్ బాషా, అబ్దుల్ రెహమాన్, అరటి కాయలబాషా పాల్గొన్నారు. **రాయచోటి టౌన్ :** భారతదేశ ప్రజల గుండె చప్పుడు రాజ్యాంగమని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పితామహుడు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, గాలివీడు వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, కౌన్సిలర్లు కొలిమి చాన్ బాష, గౌస్‌ఖాన్, సుగవాసి ఈశ్వరప్రసాద్, నాయకులు జాకీర్, ఫయాజ్ అహమ్మద్, సుగవాసి శ్యామ్, రియాజ్, జానం రవీంద్ర యాదవ్ పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** కొత్త బోయినపల్లె ఎస్‌జెఎస్‌యం జిల్లా పరిషత్ ఇన్‌ఛార్జి హెడ్ మాస్టర్ శారదా ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రాజ్యాంగం గొప్పదనాన్ని తెలిపే ప్రసంగాలు, ఉప న్యాసాలు, వ్యాసరచన, చిత్రలేఖనం, సాంస్కృతిక కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహించి విద్యార్థులకు కువైట్ వడియ రాజుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తురక వెంకట సుబ్బయ్య సహకారంతో బహుమతులు ప్రదానం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్య యులు టియండి.షఫీ, డి.శ్రీలత, పి.జనార్దన్, దండు సుబ్బారెడ్డి, కె.వి.రమణ నాయుడు పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి:** స్థానిక శ్రీవెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ వి.రామ్మోహన్‌రెడ్డి అధ్యాపకులు ఒబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. **కలికిరి** కలికిరిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ భాను మూర్తిరావు, పంచాయతీ కార్యాలయంలో ఇఒ అశోక్, యువనాయకుడు యోగేష్‌రెడ్డి, సర్పంచ్ ఎల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కార్యాలయం అధికారులు, పంచాయితీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. **చిన్నమండెం:** మండల పరిధిలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో రాజ్యాంగదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిప్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాస రచన, వకృత్వ, లఘు నాటక ప్రదర్శన నిర్వహించి విజేతలకు బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో సుబ్బరా యుడు, రామరాజు, ప్రియాంక ఇక్బాల్ రిసోర్స్ పర్సన్లు, విద్యార్థులు పాల్గొన్నారు. **కలకడ:** రాజ్యాంగ దినోత్సవం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శపాఠశాలలో ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జయభారతి, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రమణయ్య, మోడల్ స్కూల్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ చంద్రశేఖర్ మాట్లా డుతూ రాజ్యాం గం అనేది భారతదేశానికి ఆత్మ వంటిదని అంబే ద్కర్ ఆదర్శప్రాయుడని అన్నారు. రాజ్యాంగం ద్వారా దేశంలో ప్రజలందరికీ స్వేచ్ఛ సమానత్వం అందు బాటు లోకి వచ్చాయని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగం గా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు లోకేష్‌బాబు మాట్లా డుతూ భారత రాజ్యాంగం దేశ ఔన్నత్యానికి చిహ్న మని మహిళలకు కావలసిన హక్కులను సాధించి పెట్ట డంలో రాజ్యాంగం కీలకపాత్ర పోషించిందని వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాఠశాల కమిటీ చైర్మన్ పి.రమేష్‌నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.


బి.కొత్తకోట :అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న కమిషనర్ పల్లవి



మదనపల్లి: రాజ్యాంగ పీఠికతో కూడిన జ్ఞాపికలను అందిస్తున్న బాస్ శివప్రసాద్


నందలూరు: అంబద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సర్పంచ్,సిబ్బంది

సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడులు


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎఒ శ్రీకర్

ప్రజాశక్తి-పుల్లంపేట

రైతులు తమ పంట పొలాలలో సాగు చేసే ముందు తరువాత రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను ఉపయోగించినట్లయితే మంచి దిగుబడి వస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీకర్ రైతులకు సూచించారు. మండల పరిధిలోని అప్పయ్యరాజుపేట రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు వ్యవసాయంపై పలు ముఖ్యమైన సలహాలు, సూచనలు, మెళకువులు తెలియజేశారు. అనంతరం ఎఒ మాట్లాడుతూ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శ కాలను అనుసరించి వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం క్షేత్రస్థాయిలో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ ఇన్‌ఛార్జి మస్తాన్ మాట్లాడుతూ ప్రస్తుతం సాగులో ఉన్న పైరు రోగాల బారిన పడకుండా మందులు పిచికారి చేస్తే పంట దిగుబడి బాగా వస్తుందని అన్నారు. ప్రకృతి వ్యవసాయం పైపు రైతులం దరూ ఆసక్తి చూపాలని రసాయనిక ఎరువులను వినియోగం తగ్గిస్తూ సేంద్రీయ విధానాన్ని అవలం బించాలని అన్నారు. రసాయనిక ఎరువులు పూర్తిగా తగ్గించి నాణ్యమైన పంటను పొందటానికి ఈ సేంద్రి య విధానం ఎంతగానో మేలు చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం గాయత్రి, దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఇ-పంట నమోదు రబీలో చేయించుకోవాలని సూచించారు.

భూసార పరీక్షలు తప్పనిసరి

రైల్వేకోడూరు: రైతులు భూసార పరీక్షలతో అధిక దిగుబడులు పొంద వచ్చునని సహాయ వ్యవసాయ సంచాల కులు కె.కవిత ఉన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఓబనపల్లి, వివి కండ్రిగ గ్రామాలలో వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు పర్యటించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రైతులు ఎరువులు వాడితే అన్ని పంటలలో మంచి దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. రెండు రోజులపాటు అధిక వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తం గా వుండాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు దృష్టి సారిస్తే భూమి ఆరోగ్యం కాపాడుతూ రైతులు తమ పంటలకు మార్కెట్ లో మంచి ఆదాయం పొందవచ్చునని తెలియ చేశారు. ప్రతి రైతు ఇ-పంట నమోదు ను తప్పనిసరిగా చేసుకొని అన్ని పథకాలు లబ్ది పొందాలని కోరారు. ఉద్యాన శాఖా ధికారి, ఎం.భాస్కర్ రబీ సీజను నుంచి పంటల బీమాను రైతులు ప్రభుత్వం నిర్ణయించిన ప్రీమియం చెల్లించి భీమా సదుపాయం పొందాలని కోరారు.కార్యక్రమంలో విహెచ్‌ఎలు లక్ష్మి నారాయణ, గంగాధర్, పశు సంవర్ధక శాఖ సిబ్బంది మార్కెటింగ్ సిబ్బంది, ఎపి సిఎన్‌ఎఫ్ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.


భూసార పరీక్ష పత్రాలను అందజేస్తున్న ఎడిఎ కవిత

షరీఫ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి 'మండిపల్లి'


షరీఫ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మంత్రి రాప్రంసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండలంలోని మద్దిలేవుల గ్రామంలో టిడిపి కార్యకర్త షరీఫ్ తండ్రి జలీల్ షాబ్ ఇటీవల మృతి చెందారు. మంగళవారం షరీఫ్ కుటుంబాన్ని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి , అతని సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, మండల యువ నాయకుడు యనమల మదనమో హన్ పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భ:గా ఆయనమాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. షరీప్ కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు.పార్టీ బలోపేతానికి షరీప్ ఎంతగానో కృషి చేశారని అన్నారు. టిడిపిలో ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యకర్తలకు అధిక ప్రాధాన్యతను ఇస్తారని అన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్టానం గుర్తించుకొని సమచిత స్థానం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో షరీఫ్ కుటుంబ సభ్యులతో పాటు బాబుల్ రెడ్డి, రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి డాక్టర్ షఫినాయక్, ఆరిఫ్ మసూద్, గంట వెంకట కృష్ణ కాల్ ఆంజనేయులు, వట్టికల రమణ,మల్లీ, అహ్మద్, రిజ్వాన్, మసూద్, డీలర్ అన్వర్ ముక్తార్ అహ్మద్ నాయకలుపాల్గొన్నారు


ఆవులకు టీకాలు వేస్తున్న పశు వైద్య సిబ్బంది

సరస్వతిపల్లి దళితవాడలో పశువైద్య శిబిరం

-ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-రామాపురం:

'వింత వ్యాధితో ఆవులు మృతి' అనే శీర్షికతో మంగళవారం ప్రజాశక్తి దినపత్రిలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. పశు వైద్యాధికారి గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మిగిలిన పశువులకు టీకాలు వేశారు. ఆవు దూడలు మృతికి కారణం ముద్ద చర్మ వ్యాధి నివారణకు పశువుల గురించి టీకాలు వేసినట్లు తెలి పారు. ఈ సందర్భంగా పశు వైద్య సహాయ సంచాలకులు సురేంద్రనాథ్ బెనర్జీ, మండల పశు వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి వ్యాధి సోగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పాడి రైతులకు వివరించారు. అనంతరం మృతి చెందిన ఒంగోలు జాతి దూడకు పోస్టుమార్టం నిర్వహించి పరీక్షల కోసం ఉమ్మడి జిల్లా కడప వ్యాధి నిర్ధారణప్రయోగశాలకు పంపించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు

ప్రజాశక్తి- రైల్వేకోడూరు : మండలంలోని కె.బుడుగుంట పల్లె గ్రామపంచాయతీ పరిధి లోగల ప్రభుత్వ జూనియర్ కళాశా లలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాములపాటి సుబ్బరాయుడు నాయుడు ఉపసాని, విజయ కుమార్‌రెడ్డి నగదు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. సుబ్బరా యుడు నాయుడు సోద రుడు దివంగత పాములపాటి వెంకటసుబ్బానాయుడు జ్ఞాపకార్థం హెచ్‌ఇసి గ్రూపులో 930 మార్కులు సాధిచిన ఎస్.యాస్మిన్‌కు రూ.10వేలు, బైపిసి గ్రూపులో 864మార్కులు సాధించిన కె.అపర్ణకు రూ.10వేలు తల్లిదండ్రులు స్వర్గీయ పాములపాటి నరసింహనాయుడు చిన్న మ్మ జ్ఞాపకార్థంగా ఆర్ట్స్, సైన్స్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5వేలు నగదు బహుమతి అందించారు. కుప్పసాని విజయ కుమార్‌రెడ్డి ఆధ్వ ర్యంలో తమ తల్లిదండ్రులు కుప్పసాని ధర్మారెడ్డి సతీమణి జ్ఞాపకార్థంగా విద్యార్థు లకు రూ.11వేలు నగదు బహుమతి అందజేసి చేసి విద్యార్థులలో పోటీ తత్వం పెంచారు. కార్యక్రమంలో అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ వై.నరసింహమూర్తి వ్యాయామ అధ్యాపకులు శారద, చంద్ర మోహన్‌రాజు లైబ్రేరియన్ కె.ప్రసాద ్వర్మ, అధ్యాపకులు ఎ.రాజేశ్వరి, డి.లీలావతి, వి.రంగనాయకులు, పి.పుల్లమ్మరాజు, ఎస్.మస్తాన్ సాహెబ్ పి.కృష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-రామసముద్రం

పేకాట స్థావరాలపై దాడులు చేసి ఏడుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేసినట్లు రామసముద్రం ఎస్ఐ వెంకట సుబ్బయ్య తెలిపారు. మండలంలోని మానేవారిపల్లి పంచాయతి తుమకలపల్లి సమీపంలో డంప్ యార్డ్ ప్రక్కన ఖాళీ స్థలలో పేకాట ఆడుతున్నట్లు పక్కా సమాచారంతో తన సిబ్బందితో దాడులు చేసినట్లు తెలిపారు. ఈ దాడులో ఏడుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని వారివద్ద నుంచి 52 పేక ముక్కలు రూ.5130లు నగదును సీజ్, వారిపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు.